# మరమనిషి మనిషిలా ప్రవర్తిస్తే జరిగే ప్రమాదం

## కె.ఆర్.కె మోహన్ కథ

## మనిషి—మర

హైదరాబాద్‌లో అంతర్జాతీయ రోబోల ప్రదర్శన జరుగుతుంది. రోబోలను అంటే మరమనుషులను అద్భుతంగా అభివృద్ధి చేసిన దేశం జపాన్. ఇంట్లో పని మనుషుల కింద ఆఫీసులలో 'బాయ్‌ల కింద రోబోలను వినియోగించడం అక్కడ సర్వ సామాన్యం అయింది. అంతేకాదు. ఉష్ణం ఎక్కువగా వుండే ఉక్కు ఫ్యాక్టరీలు, లోతైన గనులు, అణు విద్యుత్కేంద్రాలు వంటి మనుషులకు ప్రమాదకరమూ, కష్ట సాధ్యమూ అయినటువంటి చోట్ల మనుష్యుల బదులు, రోబోల చేత పని చేయించడం పరిపాటి అయింది.

ఈ విధంగా అనేక రకాల సేవలను రోబోల ద్వారా అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలన్నీ పొందుతున్నా జపాన్ మాత్రం అగ్రగామిగా ఉంది. అందువల్ల సహజంగా జపాన్ స్టాల్‌లోని రోబోల విన్యాసాలను చూడడానికి విపరీతంగా జనం వస్తారు. అయితే ఈ ప్రదర్శనలు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన స్టాల్ జపాన్ స్టాల్‌ముకంటే ఎక్కువగా ఆకర్షించడం మొదలు పెట్టింది. ఇందుకు కారణం మనుష్యులు వ్యక్తం చేసే కోర్కెలకు ప్రతి స్పందించి వెంటనే వాటిని తీర్చడం అక్కడ వున్న రోబోల ప్రత్యేకత. అంతేకాదు ఆ రోబోలు మాట్లాడగలవు. ప్రశ్నలకూ సమాధానాలు ఇవ్వగలవుకూడా. ఈ విధమైన రోబోలు ఒక వింత అయితే అట్టి వాటిని రూపొందించినది ఒక అతివ కావడం అంతర్జాతీయంగా సంచలనం



సృష్టించిన అంశం. ఆమె ఎవరో కాదు డాక్టర్ వనజ. ఎలక్ట్రానిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్.

ఆ సాయంత్రం ఆ ఎగ్జిబిషన్‌లో శాస్త్రీయ చర్చా గోష్ఠిని ఏర్పాటు చేశారు. అందులో వివిధ దేశాల శాస్త్రజ్ఞులు తాము రూపొందించిన రోబోలలోని ప్రత్యేకతలనుగూర్చి ప్రసంగిస్తారు. ఇతర

శాస్త్రజ్ఞులూ, ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తారు. ఆ గోష్ఠిని వివిధ దేశాల శాస్త్రజ్ఞులు తమ రోబోలలోని ప్రత్యేకతలను వివరంగా చూపారు.

కొంతసేపటికి ఎ.పి. ఎలక్ట్రానిక్ అసోసియేషన్ వారి వంతు వచ్చింది. దాని తరపున మాట్లాడడానికి డాక్టర్ వనజ లేచారు.

హాలులో సూది పడితే వినబడేటంతటి నిశ్శబ్దం అలముకుంది.

"ఇతర రోబోలకంటే మా రోబోలకు ఒక ప్రత్యేకత ఉంది. ఇవి మనతో మాట్లాడగలవు. మన ప్రశ్నకు సమాధానాలు చెప్పగలవు. మనం పైకి వ్యక్తం చేసిన కోర్కెలను వెంటనే నెర వేర్చగలవు. చూసేవారికి ఇవి జీవం వున్న మనుషులేమోనని పిస్తుంది" అంటూ "సేవక్... ఇలారా" అని పిలిచింది.

వెంటనే సైడ్ కర్టెన్‌లోనుంచి మనిషి ఆకారాలు వుండి, మనిషిలాగే దుస్తులు వేసుకున్న మరమనిషి చకచకా ఆమె బల్ల దగ్గరికి వచ్చాడు. ముఖం చేతులు లోహంతో చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖంలో చిరునవ్వు ముద్రేసినట్లు అలాగే ఉండి పోయింది.

"నీ పేరు ఏమిటి?" అని అడిగింది డాక్టర్ వనజ ఇంగ్లీషులో.

"సేవక్ మాడమ్" అని బదులిచ్చాడు ఆ మరమనిషి కుడి చెయ్యి కొంచెం పైకి ఎత్తి తల కొంచెం దించి.

హాలులో కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

సద్దు మణిగాక "వీరందరూ నిన్ను చూడాలని వచ్చారు. అందరికీ నమస్కారం పెట్టు" అంది ఆవిడ మళ్ళీ ఇంగ్లీషులో.

సేవక్ రెండు చేతులూ ఎత్తి నమస్కారం పెడ్తూ అందరి వైపూ చిరునవ్వు నవ్వుతూ అర్థవృత్తాకారంలో తిరిగి "ఐయామ్ వెరీ గ్లాడ్ టూ మీట్ యూ" అన్నాడు.

హాలులో మరింత ఎక్కువగా చప్పట్లు మ్రోగాయి.

అవి సద్దుమణిగాక ప్రేక్షకులలోనుంచి ఒక వ్యక్తి లేచి "మాడం ఇదంతా ఫ్రాడ్ అని నా అనుమానం మనిషికే మీరు రోబోల్లాగా వేషం వేసి ఇలా నాటకం ఆడుతున్నారేమో లేకుంటే మరమనిషి ఎలా మాట్లాడగలుగుతాడు. మన మాటలను ఎలా అర్థం చేసుకుంటాడు?" అని గట్టిగా ప్రశ్నించాడు. వనజ లేచింది. "జెంటిల్ మాన్. మీ కొచ్చిన అనుమానం సబబైనదే. మీకే కాదు ఈ అనుమానం ఇంచుమించు అందరికీ వస్తుంది. నా ప్రపంచం అయిన తర్వాత చేనెలాగూ ఎవరూ అడక్కపోయినా ఈ అనుమానాన్ని నివృత్తి చేసి ఉండేదాన్ని అడిగారు కనుక ఇప్పుడే తీరుస్తాను" అంటూ సేవక్ దగ్గరికి వెళ్ళింది. సింపుల్‌గా ఆ రోబో మంచి తలని, చేతులనీ వేరు చేసింది. బొమ్మ భాగాన్ని తెరిచి చూపించింది. లోపలన్నీ ఎన్నో చిన్న చిన్న యంత్ర సామగ్రి ఉంది. అందరి అనుమానం నివృత్తి అయ్యాక తిరిగి రోబోని యధా ప్రకారం కూర్చింది.


"జంటిల్ మాన్ ఇందులో ఫ్రాడ్ ఏమీ

లేదని మీకు నమ్మకం కలిగిందనుకుంటాను. ఇంకా ఎవరికైనా అనుమానంవుంటే దగ్గరికి వచ్చి స్వయంగా ఓపెన్ చేసి పరీక్షించుకోవచ్చు'' అంది ఆమె.

''అవసరం లేదు. ఇది ఎలా సాధించారో చెప్పండి'' అని ప్రేక్షకులలోనించి మూకుమ్మడిగా ఎందరో అరిచారు.

వనజ చెప్పడం ప్రారంభించింది.

''జంటిల్‌మెన్ రోబోలకు ఏ భాషనైనా నేర్పవచ్చు. అయితే సైన్స్ రంగంలో ఇంగ్లీషుకి వున్న స్థానాన్ని అంతర్జాతీయంగా ఆ భాషకి వున్న ప్రాధాన్యత అనుసరించి దీనికి ఇంగ్లీషునే నేర్పాం. ఇంగ్లీషులో బేసిక్ వర్క్ 750 వరకూ ఉన్నాయి. అంటే ఈ ఏడువందల యాభై మాటలూ నేర్చుకుంటే దైనందిన వ్యవహారాలకి అవసరమయ్యేభాష అంతా వచ్చినట్లే. ఈ పదాలలోంచి తరచుగా అవసరమయ్యేవాక్యాలను ప్రశ్నలు, సమాధానాలుగా కూడా తయారుచేసి వీటన్నిటినీ రోబోలో వున్న కంప్యూటర్‌కి ఫీడ్ చేస్తాం. ఆ వాక్యాలని నియమిత రేంజిలో ఉచ్చరించినప్పుడు అవి సిగ్నల్స్‌గా మారి వాటికి అనుగుణమైన ప్రతిస్పందనలు ఏర్పడుతాయి. వాటికి అనుగుణంగా నడుచుకుంటుంది రోబో. వంటకి కావలసిన సంబారాలన్నీ దగ్గర ఉంచి వంట చేసే విధానాన్ని దీనికి ఫీడ్ చేస్తే మనం అడిగినప్పుడు కావలసిన వంటకాలు చేస్తుంది. అంతేకాదు. ఇలా చేస్తే బాగుంటుందని మనం పైకి అనుకుంటే వెంటనే దానిని చేసి చూపిస్తుందికూడా. ఇదంతా ఇందులో వుండే మినీ సూపర్ కంప్యూటర్ మూలంగా సాధ్యం అయింది. ఒక విధంగా చెప్పాలంటే పరిమితమైన రేంజిలో ఈ రోజు ఆలోచించి అవసరమైన నిర్ణయాలు తీసుకోగలదన్నమాట. ఈ విషయంలో మా సంస్థ ఇతర దేశాలకంటే ఘన విజయాలు సాధించింది. ఈ విజయోత్సాహంతో మేము కేవలం మనసులో ఆలోచనలను గమనించి వాటిని అమలులో పెట్టి రోబోల



సృష్టికి ప్రయత్నాలు చేస్తున్నాం''

హాలులో చప్పట్లు మారుమోగాయి.

అవి తగ్గాక మేడం ''మీ రోబోకి 'సేవక్' అని ఎందుకీ పేరు పెట్టారు?'' అని అడిగారు ఎవరో.

''సింపుల్ మనకి ఎన్నో రకాలుగా సేవలు అందిస్తోంది కనుక. 'సేవక్' అని పేరు పెట్టాం. సంతోషంగా సేవలు చేయాలి కనుక దానికి నిత్యమూ చిరునవ్వు అలంకారంగా ఉండేటట్లు ముఖాన్ని రూపొందించాం'' అని వివరించింది వనజ.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాక ఆ నాటి గోష్ఠి విజయవంతంగా ముగిసింది.

*　　*　　*

భారతదేశంలో ఆడవారికి అన్ని రంగాలలోనూ పురుషులతో సమానమైన అవకాశాలున్నాయి. వైమానిక రంగంలోకూడా ఎన్నో దేశాలలోకంటె భారత దేశంలోనే స్త్రీ పైలెట్లు ఎక్కువగా ఉన్నారు. ఇలాగే అంతరిక్ష శాస్త్రంలో ఎంతో అభివృద్ధి సాధించిన మన దేశం గ్రహాంతరయానానికి కూడా పథకాలు వేసింది. సౌర కుటుంబంలో చివర్న వున్న ప్లూటోకి మానవ సహిత అంతరిక్ష నౌకను పంపాలని పథకం వేసింది భారత ప్రభుత్వం. మరో విశేషమేమిటంటే ఈ యాత్రలో

పాల్గొనే నలుగురూ స్త్రీలే కావడం అందుకోసం తగిన వ్యక్తుల ఎంపిక జరిగింది. పైలట్లనుంచి కెప్టెన్. సునేత, కెప్టెన్ సుహాసిని ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్స్ రంగంనుంచి డాక్టర్ వనజ, జియాలజీ విభాగంనుంచి డాక్టర్ లతలను సెలెక్టు చేశారు. డాక్టర్ సుహాసినికున్నా అదనపు అర్హత ఆమె మంచి అమెచ్యూర్ ఆస్ట్రోనమర్ కావడం. వీరందరి ఎంపిక పూర్తి అయ్యాక వారికి ఏడాదిపాటు అంతరిక్షయానంలో ప్రత్యేక శిక్షణనిచ్చారు.

షార్ కేంద్రంనుంచి అంతరిక్ష నౌకను ప్రయోగించడానికి ఏర్పాట్లు అన్నీ సక్రమంగా పూర్తి అయ్యాయి. గతంలో అంతరిక్ష ప్రయోగాలకు మనదేశం, అమెరికా సహాయంకాని, రష్యా సహాయం కాని తీసుకునేది ఇప్పుడు ఈ రంగంలో ఎంతగానో అభివృద్ధి చెందడంతో ఎవరి సాయం లేకుండా ప్రయోగాలు చేయగలుగుతోంది. అలాగే గతంలో మనకి సమీపంలోనున్న అంగారక, శుక్రగ్రహాలకి వెళ్ళడానికే అంతరిక్ష నౌకలకు సంవత్సరాలు పట్టేది.

ఇప్పుడు ఈ రంగంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి మూలంగా చిట్ట చివర్న ఉన్న ప్లూటోకి వెళ్ళిరావడానికి నాలుగు సంవత్సరాలు పడిపోతోంది. ఈ అంతరిక్ష యాత్రలో ''సేవక్'' తరహా రోబోలకు ప్రముఖ స్థానం ఉన్న విషయం వేరే చెప్పనక్కరలేదు. అంతరిక్ష యాత్రలకు కావలసిన ఆహార పదార్థాలను ఇవి కృత్రికంగా తయారుచేసి ఇస్తుంటాయి. అలాగే హైడ్రోజన్, ఆక్సిజన్‌ల నుంచి నీటిని తయారు చేస్తాయి. యాత్రికులకు కావ

లన సకల సదుపాయాలు చూస్తాయి. "యమ" అని పేరు పెట్టిన ఈ అంతరిక్ష నౌకలో డాక్టర్ సనజ రూపొందించిన "సేవ క్"ని ఉంచారు. ప్లూటోకి మనవారు పెట్టిన పేరు "యమగ్రహం". అందుకే "యమ" అని పేరు పెట్టారు.

* * *

నిర్ణయించిన రోజున శ్రీహరికోటలోని షార్ కేంద్రంనుంచి "యమ" బయలుదేరింది. దాని ప్రయోగాన్ని భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో సహా ప్రముఖులెందరో వీక్షించారు. వేలాది ప్రజలు సరేసరి. "యమ" నియమ ప్రకారం ప్రయాణం సాగిస్తోంది. ఏ విధమైన అవాంతరాలూ లేకుండా సవ్యంగా సాగుతోంది.

యమ అంగారకుని దాటింది.

అంగారకునికీ, బృహస్పతికీ మధ్యనున్న వేలాది అల్పగ్రహాలను (ఆస్టరియాడ్ బెల్ట్) దాటింది. నిజానికి ఈ బెల్ట్‌ను దాటడమే చాలా కష్టం. ఎందుకంటే కొన్నివేల అల్పగ్రహాలు వివిధ కక్ష్యలలో పరిభ్రమిస్తుండే ఈ ప్రాంతంలో ఏ అల్పగ్రహం, అదెంతటి చిన్నదైనా, అంతరిక్ష నౌకను ఢీకొంటే అంతే సంగతులు.

ఈ ప్రమాదాల్ని నివారించడానికి ఎన్నెన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఎన్నో ఏర్పాట్లు చేసుకుంటారు కాని అనుకోని ఉత్పాదం సంభవించవచ్చు. అప్పుడు ఎవరూ ఏమీ చేయలేరు. అటువంటి ప్రమాదకరమైన వైతరణివంటి ఆస్టిరియాడ్ బెల్ట్‌ను దాటి విజయవంతంగా బయటపడగలిగింది యమ. తర్వాత ఏ ఇబ్బందీ లేకుండా బృహస్పతి గ్రహాన్ని కూడా దాటి శనిగ్రహంవైపుగా



ఆయన

జనాభా లెక్కల అధికారి కామిని యింటికొచ్చాడు.
"మీకెంతమంది పిల్లలు" అడిగాడు అధికారి.
"అయిదుగురు" చెప్పింది కామిని
"ఆఖరి వాడి వయసు"
"రెండేళ్లు"
"మీ ఆయన ఏం చేస్తుంటారు"
"లేరు. ఆయన చనిపోయి ఆరేళ్లయింది" చెప్పింది కామిని.
"మరి రెండేళ్లపిల్లాడెలా?" అని అడిగాడు అధికారి.
"సరిగ్గా వినిపించలేదా..చచ్చిపోయింది ఆయన నేనుకాదు" విసుక్కుంది కామిని.

—కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

దూసుకుపోసాగింది.

అయితే ఊహించని ప్రమాదం ఎదురైంది ఈ స్థితిలో. అంతకు ముందు గుర్తించని తోకచుక్క ఒకటి ఆ మార్గంలో ఎదురుగా బ్రహ్మాండమైన వేగంతో వస్తోంది. అది కనక గుద్దుకుందంటే యమ తునాతునకలైపోవడం ఖాయం. చిన్న చిన్న ఉల్కలనైతే వాటిని అంతరిక్ష నౌకనుంచే పేల్చివేయవచ్చు లేదా వాటిని మిసైల్స్‌తో ఢీకొట్టి వాటి గతి మార్చి దూరంగా పోయేట్టు చేయవచ్చు. కాని తోక చుక్కల కేంద్రకంలో కొన్ని మైళ్ళ వ్యాసం వున్న శిలలు ఉంటాయి. అందువల్ల వాటిని ధ్వంసం చేయడం కానీ, వాటిదారి మళ్ళించడంకానీ సాధ్యం కాదు. ఇంక మిగిలిన ఏకైక మార్గం అంతరిక్ష నౌక మార్గాన్ని తప్పించి ఢీకొట్టే ప్రమాదాన్ని నివారించడమే.

వెంటనే కెప్టెన్ సుచేత కంప్యూటర్ దగ్గరికి వెళ్ళి ఆ తోకచుక్క పరిమాణం, అది వస్తున్న వేగం, అది తమ నౌకను సమీపించడానికి తీసుకునే సమయం వంటి వాటిని గణించసాగింది. వాటి ఆధారంగా తమ నౌకని ఎంత వేగంతో, ఎంత కోణంలో పంపాలో నిర్ణయించడం జరుగుతుంది. నిమిషాలలో కంప్యూటర్ ఆ వివరాలన్నింటినీ పొందుపరచింది. తమ నౌక మార్గాన్ని మార్చవలసిన సమయాన్ని కూడా సూచించింది.

కంప్యూటర్ చెప్పిన సమయం ఆసన్నమయింది. ఎదురుగా తోకచుక్క బ్రహ్మాండమైన వేగంతో, బ్రహ్మరాక్షసిలాగా వస్తోంది. సమయానికి రాకెట్‌ని పేల్చి కంప్యూటర్ నిర్ణయించిన కోణంలో యమ మార్గాన్ని మార్చారు.

కాని ఎక్కడో ఏదో లోపం జరిగింది. తోకచుక్క యమని ఒక ప్రక్కగా రాసుకుంటూ మహా వేగంతో దూసుకుపోయింది. ఆ తాకిడికి నౌకలోని ట్రాన్స్‌మీటర్‌తో సహా ఎన్నో యంత్రాలు దెబ్బతిన్నాయి. ట్రాన్స్‌మీటర్ చెడిపోడంతో భూమితో సంబంధాలు ఆగిపోయాయి. యంత్రాలు దెబ్బతినడంతో తదుపరి ప్రయాణానికి ఆటంకం ఏర్పడింది. "యమ" అంతరిక్షంలో పల్టీలు కొట్టసాగింది.

ఆ షాక్‌నుంచి తేరుకొన్నాక తదుపరి కర్తవ్యం గురించి చర్చించసాగారు ఆ నలుగురూ.

టెలిస్కోప్‌లోంచి చూసింది కెప్టెన్ సుహాసిని.

"ఇప్పుడు మనం శని గ్రహ మండలంలో ఉన్నాం. దానికి అతిపెద్ద ఉపగ్రహమైన టైటాన్ మనకి సమీపంలో ఉంది" అని చెప్పింది ఆవిడ.

"పడ్డవాడు అంబులెన్స్ కిందపడ్డట్టు ఇది పెనులో నుంచి. నిజానికి మనం ఇప్పుడు అంతరిక్షంలో బందీలుగా ఉండిపోయాం. దెబ్బతిన్న యంత్రాలతో ముందుకి పోవడం అసాధ్యం. భూమితో సంబంధాలు తెగిపోయాయి కనుక వారికి మన పరిస్థితి

తెలియచేయలేం. మనకి ప్రమాదం సంభవించిందని వారు ఊహించి మనకోసం రెస్క్యూ టీంను పంపి వారు వచ్చే సరికి మనం ఇందులో శవాల్లా మారుతాం. ఈ పరిస్థితిలో మనం టైటాన్‌మీద తప్పనిసరిగా దిగడంతప్ప మరోమార్గం లేదు'' అంది కెప్టెన్ సుచేత. అట్టి పరిస్థితిలోనూ ఆమెలోని హాస్యం తొంగిచూసింది.

''టైటాన్ మీదనా!'' అంది వనజ.

''అదే మంచిది. దానిమీద మన భూమి మీద లాగే నీరుంది. వాతావరణం ఉంది. జీవంకూడా ఏదో రూపంలో ఉండవచ్చు. అక్కడికి క్షేమంగా జారితే భూమిమీద వారు మన సంగతి తెలుసుకుని వచ్చేదాకా ప్రాణాలతో ఉండవచ్చు'' అంది లత తనకున్న పరిజ్ఞానంతో.

'ఆమె చెప్పింది నిజం. టైటాన్ మనం జీవించడానికి అన్నివిధాలా అనువుగా ఉంటుంది' అంది సుహాసిని.

వెంటనే కెప్టెన్ సుచేత కంప్యూటర్ ద్వారా లెక్కలువేసి ఏ సమయంలో రాకెట్‌ను ఏ యాంగిల్‌లో పేల్చాలో నిర్ణయించింది..

సరిగ్గా ఆ సమయానికి రాకెట్‌ని ప్రేల్చారు.

యను టైటాన్ దిశగా దూసుకుపోసాగింది.

వారం రోజులు గడిచాయి.

యను టైటాన్‌కు బాగా చేరువయింది.

సమయానికి రెట్రో రాకెట్‌లను పేల్చి యను వేగాన్ని అదుపుచేసి అది నెమ్మదిగా టైటాన్‌మీద దిగేట్టు చేశారు.

వారు దిగిన ప్రదేశం కొండలూ, గుట్టలూ, గతుకులూ లేకుండా సమతలంగా ఉంది. పెద్ద చెట్లు లేవు కాని పొదలు, చిన్న చిన్న దుబ్బులు వున్నాయి. ఆ మొక్కలేవీ భూమిమీద ఉన్నట్టివి కావు. పైగా వాటి ఆకులూ, కాండం, ఆకుపచ్చ బాగా తక్కువగా ఉండి ఎక్కువభాగం తెల్లగా ఉన్నాయి.

''ఇక్కడ సూర్యరశ్మి బాగా తక్కువగా



## పెట్రోలు కబుర్లు

ప్రపంచ మార్కెట్‌లో ధర తగ్గుతోంటే మన దేశంలో మాత్రం పెట్రోల్ ధర పెరిగి పోతుంది! ఈ మాటలన్నది ఎవరో కాదు, లోక్‌సభలో పెట్రోలియం శాఖా మంత్రి గారే! అంతేకాదు! ప్రపంచంలోని మరే దేశంలో నయినా మనతో పోలిస్తే పెట్రోల్ చౌకేనట! ఉదాహరణకు మన దేశంలో లీటర్ పెట్రోల్ దాదాపు తొమ్మిది రూపాయలైతే బ్రిటన్‌లో ఏడు రూపాయలకూ, పాకిస్తాన్‌లో అయిదు రూపాయలకు, శ్రీలంకలో ఆరు రూపాయాలకూ దొరుకుతుంది!

ఇక మన రాష్ట్రం సంగతి చెప్పనవసరం లేదనుకోండి! ఎందుకంటే ప్రపంచంలో ఇండియా ఎలానో మన దేశంలోమన రాష్ట్రం అలా నన్నమాట! ఏం చేస్తాం చెప్పండి! ఎంతైనా తప్పదు కదా?

—జూపిటర్

వస్తూందిగా. అందువల్ల తగినంత క్లొరోఫిల్ లేక ఇవి ఇలా ఉన్నాయి" అంది లత వాటిని చూపిస్తూ.

నడినెత్తిన శని(గహం దేదీప్యమానంగా మెరిసిపోతోంది.

ఆ కాంతిలో వెలుగుందే కాని వేడి లేద్సు. దాని వెన్నెలలు టైటాన్‌ఫ్లై ముంచెత్తుతున్నాయి.

నేలమీద అక్కడక్కడ చిన్న చిన్న గుంటలు చెరువులు వంటివి ఉన్నాయి. వాటిలో స్వచ్ఛమైన నీరుంది.

"ఇంక ఇక్కడ మనం సేవక్ సహాయంతో ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలి" అంది వనజ.

"నిజమే. ఆ ఇరుకు రూములో ఎంతకాలం ఉండగలం?" అంది లత. త్వరలోనే అక్కడ దొరికిన కట్టెలూ, రాళ్ళూ వంటి వాటితో ఒక చిన్న ఇల్లు నిర్మించుకున్నారు.

అక్కడి మొక్కల్ని పరీక్షించి అవి విషపూరితం కావనీ, ఆహారంగా ఉపయోగపడ్తాయనీ తెలుసుకున్నారు. ఇంక ఆహార సమస్య కూడా తీరినట్లే.

ఆ తర్వాత చెడిపోయిన యం(త్రాలను బాగు చేయడానికి (ప్రయత్నాలు మొదలుపెట్టారు.

నెమ్మది నెమ్మదిగా టైటాన్ మీద ఉండడానికి అలవాటుపడి పోతున్నారు. ఏ పని చేయడానికైనా "సేవక్" సిద్ధంగా ఉన్నాడు.

ఒకరోజు "బాగా తలనెప్పిగా ఉంది. ఎవ రేనా తల పిసికితే బాగుండును" అంది వ నజ.

అన్నదే తడవుగా సేవక్ వచ్చి ఆమె తల నొక్కసాగాడు.

"సేవక్ నువ్వు పిసకడం బాగానే ఉంది కానీ నీ ముఖంమీద నవ్వు ఎప్పుడూ ఉండడమే బాగా లేదు" అంది వనజ.

"దానికి నేనేం చేయనమ్మా ఆ నవ్వు ఉంచింది మీరే" అన్నాడు సేవక్.

ఆ మరమనిషి సమయస్ఫూర్తికి అందరూ నవ్వుకున్నారు.

'అబ్బా... దాహంగా ఉంది" అంది లత ఆవలిస్తూ. వెంటనే గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఇచ్చాడు సేవక్.

ఈ విధంగా ఎవరు ఏది కావాలని అంటే వెంటనే దానిని చేయడం మొదలుపెట్టాడు సేవక్.

ఒకరోజున సుహాసిని అంది. "మనకి భూమి నుంచి రెస్క్యూ టీం ఎప్పుడు వ స్తుందో! ఎప్పుడు బయటపడ్తామో, చివరికి ఇక్కడే దిక్కులేని చావు చావాలేమో"'ని.

"అది సరే ఇక్కడ మనుష్యులుండడానికి అనువుగా ఉంది. మనం నలుగురు ఆడవాళ్లం అయిపోయాం. ఒక్క మొగవాడు ఉంటేనా ఇక్కడ మళ్ళీ మానవజాతిని అభివృద్ధి చేసి ఉండేవాళ్ళం" అంది సుచేత. ఇది జరిగిన కొద్ది రోజులకే ఆమె కోరిక ఫలించే విధంగా మరో అంతరిక్ష నౌక వచ్చి వారికి సమీపంలో దిగింది.

నలుగురూ ఆత్రంగా దాని దగ్గర్లో పరుగెత్తారు.

అందులో ఒకే ఒక అంతరిక్ష-యాత్రికున్నాడు.


ముప్పయ్యేళ్ళుంటాయి. అతనూ భూవాసియే. బహుశా అమెరికన్ అయి ఉంటాడు. అతని నౌక కూడా ఏదో ప్రమాదంలో చిక్కుకుని ఉంటే విధిలేక ఇక్కడ దింపి ఉంటాడు.


అయితే షాక్ మూలంగానో దేనివల్లనో గాని అతను స్పృహలో లేడు. ఒక విధంగా డీప్ కోమాలోనే ఉన్నాడు.

అతను ఎంతో అందంగా ఉన్నాడు.

ఒక పురుషుడు వచ్చాడన్న సంబరం లేకుండా, అతను బ్రతుకుతాడో లేదోనన్న దిగులు పట్టుకుంది వారికి.

జాగ్రత్తగా అతన్ని తీసుకువచ్చి పడుకోబెట్టి సేవలు చేయడం మొదలుపెట్టారు. నలుగురూ అతన్ని



కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. చేతికివున్న పచ్చని చూపి అతని పేరు "డిక్" అని తెలిపింది వారికి. వారి ఆజ్ఞల ప్రకారం కావలసిన సేవలన్నీ చేస్తున్నాడు సేవక్.

రెండు రోజులు గడిచింది. డిక్‌కి తెలివి రాలేదు కాని ప్రమాదం తప్పిందనీ కొద్దిరోజుల్లోనే స్పృహ వస్తుందన్న సూచనలు కనిపించాయి. ఆ నలుగురి ఆనందాలకి అవధిలేదు.

ఆరోజు నలుగురూ కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

"మనం కోరుకొన్నట్లు అందగాడైన మగవాడు వచ్చాడు. సుచేతకి అతనిమీద మోజున్న విషయం నాకు తెలుసు. కాని అతను ఆమెకే సొంతం అయితే ఎలా?" అంది సుహాసిని.

"నాకంత స్వార్థం లేదు. మీరుమాత్రం అతన్ని అనుభవించకూడదన్నానా?" అంది సుచేత.

ముందు అతనికి పూర్తిగా తెలివి రానీండే అంది లత.

"మనం నలుగురం సమానమే. మనకి ఈర్ష్యలు అసూయలు వద్దు. అందువల్ల డిక్‌ని మనం నలుగురం సమానంగా పంచుకుందాం" అంది నళిని.

సేవక్ చకచకా లోనికి వెళ్ళాడు.

చిరునవ్వు ముఖంతో కొద్దిసేపట్లో తిరిగివచ్చాడు.

డిక్‌ని నాలుగు సమభాగాలు చేసి తెచ్చి వారి ముందుంచాడు. ఆ భయంకర దృశ్యం చూసేవరికి నలుగురూ కొయ్యబారిపోయారు. తేప్పరిల్లాక గోడుగోడున విలపించసాగారు.

నళిని అంది "మనం డిక్‌ని సమానంగా పంచుకుందాం అన్నాంగా వెంటనే సేవక్ అతన్ని నాలుగు ముక్కలు చేసి తెచ్చాడు. ఇది మనం చేసిన భస్మాసుర సృష్టి. రోబోలను మనం చెప్పినట్లు అమలు పెట్టేట్లుండకూడదు. వెంటనే మెకానిజం మార్చేస్తాను" అంటూ సేవక్ వైపు వెళ్ళింది.

"ఇదే మనిషికీ మరకీ తేడా" అంటూ నిట్టూర్చింది లత.

"ఇందాక మెడనెప్పిగా ఉంది. ఎవరైనా పిసికితే బాగుండునని అందామనుకున్నాను. అన్నాను కాదు. వచ్చి నా గొంతు పిసికేవాడు సేవక్" అంది సుహాసిని.

"నయమే. సమయానికే మేలుకున్నాం. కాకపోతే నిష్కారణంగా డిక్ బలి అయిపోయాడు. మనం ఒంటరిగా మిగిలిపోయాం" అంది సుచేత.

సేవక్‌లో ప్రతిస్పందన పరికరాలు తీసేసివచ్చి తేలిగ్గా ఊపిరి తీసుకుంది నళిని.

"ఇంక అడగకుండానే మనసులో ఆలోచనల్ని గ్రహించి స్పందించే రోబోల నిర్మాణానికి నేను చేస్తున్న పరిశోధనలకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నాను" అంది డిక్ వంక బాధగా చూస్తూ.

*